# సమీక్ష

## మట్టి వాసన!

దర్భశయనం శ్రీనివాసాచార్య కవితాకుసుమాల సుగంధం 'నేలగంధం', పాఠకుల మనసు పొరల్లో మట్టి పరిమళం అలజడి. 'యుద్ధాలెందుకన్నది' మామూలు ప్రశ్నలాంటి మనుగడ ప్రశ్న అంటూ కవి దూసుకుపోయాడు. పులకించిన ప్రకృతిలో 'వనభోజనం' అంతరాలు అసాంతం చెరిపేసింది. 'సముద్రంతో' తిరుగుబాటు హృదయంలో ఒకింత తడే మిగిల్చింది. 'కొంచెం సూర్యుడూ కొన్ని నీడలూ/కొంచెం చంద్రకాంతీ ఒకింత మనిషి భాషా/అందినట్టే అంది అదృశ్యమైనట్టు...' అన్నీ 'నిన్నటి రోజులు' మనముందు పరిచాయి. 'రాత్రుల్లో కొత్త కలలు రాకుండా/పగలు జాగ్రత్తపడ్డాడు/పగలు కొత్తదారులు తొక్కకుండా/రాత్రులు సాధన చేశాడు/ అతని వ్యూహాలన్నీ అతని కనుసన్నల్లోనే! అట్నో ఎన్ని జాగ్రత్తలో! ఇవ్వడం/అంటే/ సృజన, ప్రేమా/శిశువునో/అక్షరాన్నో/ భూమికి/కానుకగా! ...ఇంతకుమించిన ఔదార్యం ఏముంది? 'విప్పారే మొలకలు నీకు తన్మయత్వాలు...' కవి రైతన్నకిచ్చిన అసలుసిసలు కితాబు. 'మంచు అంచు' కప్పిన భోగి ఉదయాన్ని హృద్యంగా ఆవిష్కరించిన కవే... నేలను రైతన్న/దున్నినంతకాలం/ మెతుకుమీద మనిషి/బతికినంత కాలం... 'సేద్యం' గుట్టు విప్పుతానన్నాడు.



**నేలగంధం** (కవిత్వం)
రచన: దర్భశయనం శ్రీనివాసాచార్య
పేజీలు: 140; వెల: రూ.60/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.
– జి.వి.ఎన్.మూర్తి

## ఒక యోధుని జీవితం



'విప్లవ పథంలో నా పయనం'...కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆత్మకథ. సమాంతరంగా కమ్యూనిస్టు పార్టీ కథ కూడా. తొలి భాగం సుందరయ్య బాల్యంతో మొదలవుతుంది. కుటుంబ జీవితం, విప్లవోద్యమం, భారత స్వాతంత్ర్యం తదితర అంశాలున్నాయి. రెండో భాగం తెలంగాణ పోరాటంతో ప్రారంభమై 1976 వరకు సాగింది. ఈ రెండు భాగాల్నీ కలిపి ప్రజాశక్తి ప్రచురణ సంస్థ ఒకే పుస్తకంగా తీసుకొచ్చింది. తాను నమ్మిన విలువల కోసం జీవితాన్ని ధారపోసిన వ్యక్తి సుందరయ్య. ఆ పోరాటంలో ఆ ప్రస్థానంలో ఎక్కడా రాజీలేదు. ఆ మహానేత ఆత్మకథ చదవితీరాల్సిన పుస్తకం.

**విప్లవపథంలో నా పయనం**; రచన: పుచ్చలపల్లి సుందరయ్య
పేజీలు: 330; వెల: రూ.100/-; ప్రతులకు: ప్రజాశక్తి పుస్తకకేంద్రాలు.
– రవి

## సగటు మనిషి కథలు

తెలంగాణ రచయితల్లో తనదైన ముద్ర వేసుకున్న పెద్దింటి అశోక్‌కుమార్ తాజాగా ఈ సంపుటాన్ని వెలువరించారు. ఇందులో పదిహేను కథలున్నాయి. అన్నీ సగటు మనిషి బతుకులో అటుపోట్లను కళ్ల ముందుంచేవే. 'చదువు నేర్పడమనేది మొగ్గ పువ్వుగా విచ్చుకున్నంత కళాత్మకంగా, పువ్వు కాయగా మారినంత దీక్షగా సాగాలి. దానికి కోట్లు అవసరం లేదు. ప్రకృతిలో ఉన్నంత స్వేచ్ఛ ఉంటే చాలు' అంటారు రచయిత 'అనగనగా ఒక పేద బడి' కథలో. 'సగటు మనిషి ఎప్పుడూ



మతాన్ని కోరుకోడు. విధ్వంసాన్ని ఆహ్వానించడు. కూడు, గుడ్డ, గూడు, ప్రశాంత జీవనం... ఇవే అతను ఆశించేది' అని చాటారు 'ఎజెండా'లో. నలుగురి కోసం బతికిన అమాయక 'భూమడు' పుస్తకం మూసేశాకా గుర్తుండిపోతాడు.

**భూమడు** (కథల సంపుటి)
రచయిత: పెద్దింటి అశోక్‌కుమార్
పేజీలు: 144; వెల: రూ.45/-
ప్రతులకు: విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు.
– చిరువోలు

## జీవన వీణ



కుటుంబ జీవనంలోనైనా, సామాజిక జీవనంలోనైనా శ్రుతి సరిగ్గా లేకుంటే అపస్వరాలే చోటుచేసుకుంటాయి. అహంభావం, ఆధిపత్య ప్రదర్శనలు అనర్థాలకు దారితీస్తాయి. సరయిన అవగాహనతో సామరస్యంగా వ్యవహరిస్తే దుష్ఫలితాలను చాలావరకు నిరోధించవచ్చు. కుటుంబంలోని అగాధాలను, సమాజంలోని వైరుధ్యాలను ఈ దృక్కోణంలోంచి చిత్రించిన నవల 'జీవకోన'. రైతు ప్రేమికుడైన డాక్టర్ లంకిపల్లె, కొత్త విధానాల ఫలితంగా పల్లెజీవనం కల్లోలం కాకూడదని ఆరాటపడతారు. అమెరికాలో పుట్టిన అమ్మాయి జీవకోనతో అనుబంధాన్ని పెనవేసుకున్న వైనం, ఆలూమగల శృంగారం, పల్లె మనసుల స్వచ్ఛత, కపటాలు... జీవితంలోని కోణాలన్నీ ఈ నవలలో ఉన్నాయి.

**జీవకోన** (నవల); రచన: డాక్టర్ లంకిపల్లె; పేజీలు: 243; వెల: రూ.100/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.
– విజయ

**జననేత**
సంపాదకులు: డా॥ఎల్వీకే
పేజీలు: 380; వెల: రూ.150/-

**డా॥వై.ఎస్. రాజశేఖరరెడ్డికి అక్షరాంజలి**
సంపాదకులు: ఉడయవర్లు
పేజీలు: 296; వెల: రూ.800/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.

**ధరిత్రీ విలాపం**
రచన: పి.విజయలక్ష్మి పండిట్
పేజీలు: 88; వెల: రూ.70/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.

**తాళపత్ర గౌతమి**
రచన: చల్లా శ్రీరామచంద్రమూర్తి
పేజీలు: 221; వెల: రూ.150/-
ప్రతులకు: రచయిత, 41-1/5-104
గౌతమీనగర్, ఒకటవ వీధి
కృష్ణలంక, విజయవాడ.

**మా గురువుగారు**
రచన: పాలూరి జానకీదేవి
పేజీలు: 151; వెల: రూ.100/-
ప్రతులకు: రచయిత్రి, 4-64-1
హెచ్ఐజీ-19, లాసన్స్ బే కాలనీ
విశాఖపట్నం.

## బుక్ షెల్ఫ్

**గీతాసారము**
సంకలనం: మల్లారపు దొరస్వామి నాయుడు
పేజీలు: 238; వెల: రూ.54/-
ప్రతులకు: రచయిత
ఇంటి నం.27-1172, శ్రీనిలయం
పలమనేరు రోడ్డు, చిత్తూరు.

**తిరుమలపై ఎందుకీ కక్ష?**
రచన: సర్వేపల్లి వెంకట శేషగిరిరావు
పేజీలు: 214; వెల: రూ.100/-
ప్రతులకు: సాహిత్య నికేతన్
1-8-522/7, కేశవ నిలయమ్
బర్కత్‌పుర, హైదరాబాద్.

ఆధిపత్యం (కథల సంపుటి)
రచన: మంతెన సూర్యనారాయణరాజు
పేజీలు: 100; వెల: రూ.60/-
ప్రతులకు: విశాలాంధ్ర, సహచర
పుస్తక కేంద్రాలు.

**ది ఫైర్**
(అఖండ విజయం సాధించాలనుకుంటే...)
రచన: వేణుభగవాన్
పేజీలు: 168; వెల: రూ. 120/-
ప్రతులకు: విశాలాంధ్ర
పుస్తక కేంద్రాలు.

# చరిత్రను కళ్లముందుంచే వ్యాసాలు

**మహామలుపులూ మహనీయులు**
-ఆచార్య వకుళాభరణం రామకృష్ణ, వెల: రూ.30/-
ప్రతులకు: ప్రజాశక్తి బుక్ హౌస్, 1-1-187/1/2,
చిక్కడపల్లి, హైదరాబాద్-20.

ఎత్తుపల్లాల్నిబట్టి జీవ నది దిశలు మార్చుకుంటుంది. చరిత్ర కూడా కొన్ని ప్రభావాలవల్ల మలుపులు తిరుగుతూ ముందుకు సాగుతుంది. ప్రముఖ చరిత్రకారుడు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ చరిత్రను మలుపుతిప్పిన సందర్భాలను ఆధారంచేసుకుని సగటున రెండు పుటలున్న వ్యాసాలు రచించారు. మూడు భాగాలలో మొత్తం 43 వ్యాసాలు- అంతర్జాతీయం 21, భారతదేశం 13, ఆంధ్రప్రదేశ్-9 పొందుపరిచారు. ఈ వ్యాసాలు నైటింగేల్, నోబెల్, హిట్లర్, లెనిన్, రాణిచెన్నమ్మ, కాశీనాథుని వంటి వ్యక్తులకు, సైమన్ కమిషన్ రాక, గాంధీని రైలునుంచి దింపడం, ప్రథమ ప్రపంచ యుద్ధం, అచ్చు యంత్రాన్ని కనుగొనడం వంటి సంఘటనలు; మేగ్నకార్టా వంటి పత్రాలు, దిక్సూచి, సూర్య కేంద్ర సిద్ధాంతం, డార్విన్ సిద్ధాంతం వంటి నూతన ఆవిష్కరణలు మొదలైన వాటి గురించి సంగ్రహంగా తెలియజేస్తున్నాయి. రచయిత అధ్యాపకులు అవడంవల్ల విషయవిశ్లేషణ బాగా జరిగింది. చరిత్రను వివిధ స్థాయిల్లో ప్రభావితం చేసిన ముఖ్యాంశాలను పాఠకులకు సుబోధకంగా అందివ్వడంలో కృతకృత్యులయ్యారు. వ్యాస పరిమితి దృష్ట్యా కొన్ని విషయాలనే ప్రస్తావించేందుకు వీలయింది. ఉదాహరణకు 'నీల్ దర్పణ్' బెంగాలీ నాటకాన్ని 'జేమ్సలాంగ్ అనువదించగా...'అని పేర్కొన్నారు. నిజానికి ఆయన ప్రచురణకర్త మాత్రమే. అనువాదం విషయంలో తీవ్ర అభిప్రాయభేదాలున్నాయి. 'ఎనేటివ్' అనే గుప్తనామంలో ఆంగ్ల ప్రతి వెలువడింది. శైలి, సమానార్థకాల వ్యత్యాసాన్నిబట్టి పెక్కుమంది ఒకేఒక రాత్రిలో అనువదించారని చాలామంది విమర్శకుల భావన. కాశీనాథుని జన్మస్థలం 'ఎలమర్రు'అని రచయిత పేర్కొన్నారు. (ఇది అచ్చుతప్పుకావచ్చు.) పామర్రు దగ్గర 'ఎలమర్రు' గ్రామం వుంది. అయితే కాశీనాథుని వారిది నిడుమోలు దగ్గరున్న 'ఎలకుర్రు' గ్రామం.

ప్రముఖ చరిత్ర, పరిశోధకులు ఎం.వి.ఆర్.శాస్త్రి 'చరిత్ర చదివితే చరిత్ర తెలియదు' అంటారు. ఇది అక్షరసత్యం. వకుళాభరణంవారు అశోకుణ్ని కరుణా సముద్రుడన్నారు. వాస్తవానికి ఒడిషా ప్రజలకు ఆయన పేరు చెప్పగానే రక్తం పారిన 'దయానది' గుర్తుకొస్తుంది. రాష్ట్రం గురించి చెప్పినప్పుడు తెలంగాణా ప్రాంతానికి చెందిన ఏ ఒక్క ఘట్టం రుద్రమ రైతాంగ పోరాటం, తుర్రేబాజ్ ఖాన్ త్యాగనిరతి, హైదరాబాదు విమోచనం, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవిర్భావం, శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం స్థాపన వంటివి చేర్చకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. వీటిలో కొన్నింటినైనా చేరుస్తూ 'ప్రజాశక్తి' పత్రిక మరికొన్ని వ్యాసాలు రాయించడం వాంఛనీయం.

**- జీఆర్కె**

# చరిత్రను కళ్లముందుంచే వ్యాసాలు

**మహోమలుపులూ మహనీయులు**
-ఆచార్య వకుళాభరణం రామకృష్ణ వెల: రూ.30/-
ప్రతులకు: ప్రజాశక్తి బుక్ హౌస్, 1-1-187/1/2,
చిక్కడపల్లి, హైదరాబాద్-20.

ఎత్తుపల్లాల్నిబట్టి జీవ నది దిశలు మార్చుకుంటుంది. చరిత్ర కూడా కొన్ని ప్రభావాలవల్ల మలుపులు తిరుగుతూ ముందుకు సాగుతుంది. ప్రముఖ చరిత్రకారుడు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ చరిత్రను మలుపుతిప్పిన సందర్భాలను ఆధారంచేసుకుని సగటున రెండు పుటలున్న వ్యాసాలు రచించారు. మూడు భాగాలలో మొత్తం 43 వ్యాసాలు- అంతర్జాతీయం 21, భారతదేశం 13, ఆంధ్రప్రదేశ్-9 పొందుపరిచారు. ఈ వ్యాసాలు నైటింగేల్, నోబెల్, హిట్లర్, లెనిన్, రాణిచెన్నమ్మ, కాశీనాథుని వంటి వ్యక్తులకు, సైమన్ కమిషన్ రాక, గాంధీని రైలునుంచి దింపడం, ప్రథమ ప్రపంచ యుద్ధం, అచ్చు యంత్రాన్ని కనుగొనడం వంటి సంఘటనలకు 'మేగ్నకార్టా వంటి పత్రాలు, దిక్సూచి, సూర్య కేంద్ర సిద్ధాంతం, డార్విన్ సిద్ధాంతం వంటి నూతన ఆవిష్కరణలు మొదలైన వాటి గురించి సంగ్రహంగా తెలియజేస్తున్నాయి. రచయిత అధ్యాపకులు అవడంవల్ల విషయవిశ్లేషణ బాగా జరిగింది. చరిత్రను వివిధ స్థాయిల్లో ప్రభావితం చేసిన ముఖ్యాంశాలను పాఠకులకు సుబోధకంగా అందివ్వడంలో కృతకృత్యులయ్యారు. వ్యాస పరిమితి దృష్ట్యా కొన్ని విషయాలనే ప్రస్తావించేందుకు వీలయింది. ఉదాహరణకు 'నీల్ దర్పణ్' బెంగాలీ నాటకాన్ని 'జేమ్స్‌లాంగ్ అనువదించగా...'అని పేర్కొన్నారు. నిజానికి ఆయన ప్రచురణకర్త మాత్రమే. అనువాదం విషయంలో తీవ్ర అభిప్రాయభేదాలున్నాయి. 'ఎనేటివ్' అనే గుప్తనామంలో ఆంగ్ల ప్రతి వెలువడింది. శైలి, సమానార్థకాల వ్యత్యాసాన్నిబట్టి పెక్కుమంది ఒకేఒక రాత్రిలో అనువదించారని చాలామంది విమర్శకుల భావన. కాశీనాథుని జన్మస్థలం 'ఎలమర్రు'అని రచయిత పేర్కొన్నారు. (ఇది అచ్చుతప్పుకావచ్చు.) పామర్రు దగ్గర 'ఎలమర్రు' గ్రామం వుంది. అయితే కాశీనాథుని వారిది నిడుమోలు దగ్గరున్న 'ఎలకుర్రు' గ్రామం.

ప్రముఖ చరిత్ర, పరిశోధకులు ఎం.వి.ఆర్.శాస్త్రి 'చరిత్ర చదివితే చరిత్ర తెలియదు' అంటారు. ఇది అక్షరసత్యం. వకుళాభరణంవారు అశోకుణ్ని కరుణా సముద్రుడన్నారు. వాస్తవానికి ఒడిషా ప్రజలకు ఆయన పేరు చెప్పగానే రక్తం పారిన 'దయానది' గుర్తుకొస్తుంది. రాష్ట్రం గురించి చెప్పినప్పుడు తెలంగాణా ప్రాంతానికి చెందిన ఏ ఒక్క ఘట్టం రుద్రమ రైతాంగ పోరాటం, తుర్రేబాజ్ ఖాన్ త్యాగనిరతి, హైదరాబాదు విమోచనం, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవిర్భావం, శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం స్థాపన వంటివి చేర్చకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. వీటిలో కొన్నింటినైనా చేరుస్తూ 'ప్రజాశక్తి' పత్రిక మరికొన్ని వ్యాసాలు రాయించడం వాంఛనీయం.

- జీఆర్కె

## కొత్త పుస్తకాలు

స్వేచ్ఛా స్వప్నకాంక్షల అక్షరచిత్రణ
వరవరరావు కవిత్వం 1957-2007




ఐదు దశాబ్దాల విప్లవోద్యమ స్వరం కవితాభివ్యక్తి "వరవరరావు కవిత్వం 1957-2007". నిర్దిష్టమైన ధ్యేయంతో, మార్గంతో, కాలానికి ఎదురీదుతూ, సామాజిక పురోగామి ఆలోచనలకు నాయకత్వం వహిస్తూ, వర్గ చైతన్యాన్ని, ప్రత్యామ్నాయ రాజకీయాలను, ప్రజల స్వయంనిర్ణయాధికార కాంక్షను తన గళంలో నిర్ద్వంద్వంగా పలికించిన కవి ఆయన. కవిత్వం నిండా స్వేచ్ఛాకాంక్షను పరిచి పీడిత జన విముక్తి కోసం జ్వలితాక్షరమై కదం తొక్కిన కవనవాహిని ఈ సంపుటం.

మారుతున్న వాస్తవికతను పరిణామశీల కవిత్వం ఎప్పటికప్పుడు నిర్దిష్టంగా ప్రతిఫలిసుంది. ఆయాకాలాల సమాజాన్ని చిత్రించే ఏ కవిత్వమైనా ఆనాటికి విధించుకున్న పరిమితుల్లోంచే ఆవిష్కృతమవుతుంది. ఆనాటి కవిత్వంలోని నిర్దిష్ట వస్తువు భవిష్యత్తులో ప్రాసంగికతను కోల్పోయినా అది ఆస్వాదయోగ్యంగానే ఉంటుంది.

'సోషలిస్టు చంద్రుడు'లో ఆనాటి రష్యా విజయాన్ని శ్లాఘించినా, తదనంతర కాలంలో నిజమైన మానవ పురోగతి ఏమిటో తెలుసుకుని 'సామ్రాజ్యవాద విష పరిష్వంగంలో' శాస్త్ర సాంకేతిక రంగాలు ఎలా ప్రజాకంటకంగా పరిణమిస్తున్నాయో గ్రహిస్తూ తదనంతర కవితల్లో మన అవగాహనని పరిపుష్టం చేస్తాడు వరవరరావు.

1951-68ల మధ్య సాగిన ప్రాపంచిక పరిణామాల్ని విశ్లేషించుకుంటూ, లక్ష్యాన్ని స్పష్టపరచుకుంటూ రగిలించిన 'చలినెగళ్లలో', భవిష్యత్తు మీద అచంచల విశ్వాసాన్ని కలిగిస్తాడు వరవరరావు. కవితలు కొంత సంస్కృత పదభూయిష్టంగా కనపడ్డా ఒక లక్ష్యం వైపు ఆలోచనాపరుల్ని కదిలించగలిగే భావపరంపరలతో, చక్కని అంతస్సూత్రతతో ఈనాటికీ అవి రాజుకుంటున్న నిప్పులై సాక్షాత్కరిస్తాయి.

"నా తరానికి నేను నాయకుణ్ణి/నా యుగస్వరానికి నేను గాయకుణ్ణి" అని ప్రకటించుకుంటూ వెలువరించిన 'జీవనాడి'లో "హక్కులకు వేసినవి ఉక్కుగొలుసులైనా/అవి విరిగిపోక తప్పదు" అంటూ విప్లవ కార్యోన్ముఖం చేస్తూ ఎదురవుతాడు వరవరరావు. "యోధులు/ఎక్కడికక్కడ దీపస్తంభాలై నిలిస్తే తప్ప/తోవంతా ఉద్యమ విద్యుత్తు ప్రవహించదు" అంటూ వెన్నుతట్టి నడిపిస్తాడు. అవకాశవాద సాహిత్య ధోరణులను ఎండగడుతూ "కవిత్వం వేరు, జీవితం వేరు" అనుకోవడం కన్నా ఆత్మవంచన లేదు అంటాడు.

ఒక కవి సమగ్ర సంపుటాన్ని అందునా ఏభైయేళ్ళ సాహిత్య కృషిని గ్రంథస్తం చేస్తున్నప్పుడు సంపుటికి మరింత చిక్కదనం కూర్చే క్రమంలో సంపాదకవర్గం కొన్ని సాధారణ కవితల్ని మినహాయిస్తే బాగుండేది. అలాగే ఒకే కవితని స్వల్ప మార్పుతో రెండు కవితలుగా ప్రచురించకపోతే బాగుండేది. (భవిష్యత్తు కొరకు నేను రాయనున్న పాట)

మార్క్సిజం లెనినిజం మావో ఆలోచనా విధానం పునాదిగా గల రాజకీయ సిద్ధాంత అవగాహనతో వెలువరించిన 'ఊరేగింపు'లో కవితలు ఆనాటికి పెల్లుబికిన సాయుధ విముక్తి పోరాటాలకి అద్దంపడతాయి. ఈ సంపుటిలో వెంపటాపు సత్యం, జార్జిరెడ్డి, చారుమజుందార్ వంటి అమరవీరుల మీద రాసిన కవితలు, జైల్లో రాసిన కవితలు ఉన్నాయి. "నగరమే పులి అయినప్పుడు/ ప్రజలు అడవుల్లో తలదాచుకోక తప్పదు/ మాటుకాచి కూల్చేయక తప్పదు" అంటాడు. ఇంకా ఈ సంపుటిలో విప్లవ ఆశావహ సంగీతంగా మలిచిన 'స్వేచ్ఛ' జైలు కవితలు, "సముద్రం నా భావనా విద్యుత్తు/ సముద్రం నా భవిష్యత్తు అని హోరెత్తిన 'సముద్రం' దీర్ఘ కవిత మరియు గోదావరి పరీవాహ ప్రాంత దండకారణ్యంలో ప్రవహించిన వీరుల కవోష్ణ రుధిరధారలకు అక్షరసాక్ష్యంగా నిలిచి ప్రభుత్వ నిషేధానికి గురైన సంకలనం 'భవిష్యత్తు చిత్రపటం' ఉన్నాయి. 1986-89 మధ్య కాలంలోని జైలు కవితల 'ముక్తకంఠం', 'ఆ రోజులు', 'ఉన్నదేదో ఉన్నట్లు', 'దగ్ధమౌతున్న బాగ్దాద్', 'మౌనం ఒక యుద్ధ నేరం', 'అంతస్సూత్రం', 'తెలంగాణ వీరగాథ', 'పాలపిట్ట పాట' సంకలనాలు ఈ సమగ్ర సంపుటంలోని కవితలై పాటలై ఆలోచింపజేస్తాయి.

"సాహసం మన పాటకు పల్లవి/త్యాగాలు మన బాటకు మైలు రాళ్ళు నేరమే అధికారమై/ప్రజల్ని నేరస్తుల్ని చేసి వెంటాడుతుంటే/ఊరక కూర్చున్న ప్రతివాడూ నేరస్తుడే" (స్వేచ్ఛ)
"చుక్కలు రాలి మనుషులౌతారని/ మనుష్యులు ఎదిగి పోరాడి అమరులై ఆకాశతారలౌతారు" (అంతస్సూత్రం) వంటి పదునైన కవితాచరణాలెన్నో ఈ సంపుటి నిండా తారసపడి ఆలోచింపజేస్తాయి.

వరవరరావు కవిత్వం ఉద్యమం, జైలు, ప్రవాసాల దశల్లోని చరిత్రను, కాలపరిణామాల వైపరీత్యాలను అక్షరాల రూపుకట్టిన తీరు బాగుంది. భావ తీవ్రతను ధ్వనించినా, విశిష్టమైన అభివ్యక్తులతో అలరించినా, జీవితంలోని ఆటుపోట్లకు, పోరాటంలోని సందర్భాలకు అద్దంపట్టే పదచిత్రాలు పోహించినా అవి ఆ కాలాన్ని ప్రభావితం చేసిన ప్రజా ఉద్యమాల హృదయస్పందనలుగానే మనని చుట్టుకుంటాయి. నక్సల్బరి, రైతాంగ పోరాట చరిత్రపై చక్కని అవగాహన కల్గిస్తాయి.

భయపెట్టీ భయపెట్టీ /భయం ప్రచారం చేసీ/ వాడు భయానికి లోనయ్యాడు/ బంజరుపొలమంటే భయపడ్డాడు/ గింజ నాగేటిచాల్లో చిగురిస్తే భయపడ్డాడు/ కదిలే మొక్కల హక్కులకి భయపడ్డాడు/ అడవికి భయపడ్డాడు/ ఆదివాసీకి భయపడ్డాడు/ చావంటే భయంలేని వాళ్ళకు భయపడి చంపేశాడు/ చచ్చి అమరత్వం పొందినవాళ్ళకు భయపడి / స్థూపాలను డైనమేట్లతో కూల్చేశాడు (భ.చి.ప.- 377) అంటూ రాజ్యం భయాన్ని ఎండగడతాడు.

1987లో హక్కుల ఉద్యమనేత బాలగోపాల్ మిస్సింగ్‌ల గురించి రాసిన ఒక వ్యాసంపై స్పందిస్తూ "నీళ్ళలోని ప్రవాహగుణంలో/ గాలిలోని ఆఘ్రాణంలో / నిప్పులోని వెలుగులో/ మట్టిలోని పొరల్లో/ మన మనసుల్లో/ ఆకాశతారలో / అతన్ని పోల్చుకుందాం/ అతడు బతికుండగానే మనం చూశాం/ అదృశ్యమైనాడనే/ అతడు మరణించాడనుకోవద్దు / బీభత్స రాజ్యాన్ని రద్దుచేద్దాం/ అప్పుడు రూపొందే దృశ్యంలో / అతన్ని కనుగొందాం" అంటాడు. ఇది మిస్సింగ్ వ్యక్తుల గురించే రాసినా ఇవ్వాళ్ళ దీన్ని చదువుతుంటే సార్థకమైన బతుక్కి అర్థమైన బాలగోపాల్ గురించే రాశారు అనిపిస్తుంది. ఈ సంపుటి ఏళ్ళపొత్తుగా వరవరరావు ఎలుగెత్తి వినిపిస్తున్న ప్రజాపోరాటాల ప్రతిధ్వని. పరిపక్వత, పరిశీలన /పరిణతి. సంఘర్షణలు ప్రేరణగా పెల్లుబికిన తాడిత పీడిత జనరణగానం. యుగజీవనాడీ స్పందనలకు అక్షరరూపం. సంపుటికి ముందు వరవరరావు రాసిన తన సాహిత్య జీవిత నేపథ్యం, చివర్న హేమలత రాసిన 'సాహస యాత్రా సాహచర్యం' వరవరరావు సాహిత్య ప్రస్థానంలోని ఎగుడుదిగుడుల్ని విశేషాలను వివరిస్తాయి. అన్ని తరాల సాహిత్యాభిమానులూ తప్పక చదవాల్సిన అపురూప కవిత్వ సంపుటం.

- పయుల శివకుమార్

వరవరరావు కవిత్వం 1957-2007

పేజీలు : 898, వెల : సాదా ప్రతి: రూ.300, మేలు ప్రతి: రూ.400

ప్రతులకు : అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు.

## అందాయి

* లయ
రచన: తాతా రమేశ్‌బాబు
పేజీలు: 52, వెల: రూ. 30/-
ప్రతులకు: చింతపల్లి వెంకట నారాయణ
ప్రధాన కార్యదర్శి, సాహితీమిత్రులు
కైకలూరు - 521 333

***

* పంచనామా
రచన: డా. బోయ జంగయ్య
పేజీలు: 48, వెల: రూ. 40/-
ప్రతులకు: బోయ జంగయ్య
5-9-200, మాన్యంచెలక
నల్గొండ - 508 001

***

* నడిచే నక్షత్రాలు
రచన: కొడవలి సత్యనారాయణ
పేజీలు: 52, వెల: రూ. 40/-
ప్రతులకు: కె.అంజనీదేవి
ఇం.నెం. 2-3-647/ఎ/76
మైత్రి విద్యానికేతన్ హైస్కూల్
ప్రేమ్‌నగర్, అంబర్‌పేట
హైదరాబాద్

***

* అక్షర యాత్ర
రచన: టి.సాంబశివరావు
పేజీలు: 48, వెల: రూ.50/-
ప్రతులకు: టి.కనకమహాలక్ష్మి
కిరణ్స్ విల్లా, ఫ్లాట్ నెం. 234
ప్రశాంత్ హిల్స్, రాయదుర్గ
హైదరాబాద్ - 500 008

***

* మెరుగుపూలు
రచన: మెరుగు రాధాకృష్ణమూర్తి
పేజీలు: 152, వెల: రూ. 75
ప్రతులకు: మెరుగు రాధాకృష్ణమూర్తి
డోర్ నెం.2, ఫ్లాట్ నెం. జి-4, మారుతీఅవెన్యూ
అయోధ్యనగర్, విజయవాడ - 520 003

***

* ది ఫైర్
రచన: వేణుమాధవ్
పేజీలు: 168, వెల: రూ. 120/-
ప్రతులకు: విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు

***

* లేపాక్షి
రచన: కొండూరు వీరరాఘవాచార్యులు
పేజీలు: 130, వెల: రూ. 100/-
ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలు

# అసలైన సిసలైన కవిత్వం

"ఎన్నాళ్లు రాస్తారయ్యా/
పూలాల మీద కవిత్వం?"
"నేలను చైతన్య దున్నినంతకాలం
మెతుకు మీద మనిషి బతికినంత కాలం"

ఇదీ దర్భశయనం మార్కు కవిత్వం. ఈ కవికి కవిత్వ రచనా రహస్యాలు తెలుసు. కవిత్వీకరించే ప్రతిభ బాగా వుంది. వస్తు వైవిధ్యం లేని కవితాసంపుటి ఉండదు- అయితే దర్భశయనం వస్తు వైవిధ్యంలోనే వైవిధ్యం వుంటుంది. 1987లో 'జీవన వీణ' కవితా సంపుటి నుంచీ దర్భశయనాన్ని అనుసరిస్తున్నాను. ఒక్కొక్క సంపుటికీ అంచెలంచెలుగా రాటుదేలుతుండటం, అతని కలం మరింత పదునెక్కడం గమనిస్తున్నాను. దీనికి చిన్న ఉదాహరణ 'ఆట' అనే దీర్ఘ కవిత. దర్భశయనం ప్రతిభకి 'నాగటిచాళ్ళు' మరొక నిదర్శనం. ఈ "నేల గంధం" దర్భశయనాన్ని ఉత్తమ కవిగా ప్రకటించడానికి సాక్ష్యం! ఇతని కవిత్వంలోని ముఖ్యాంశాలు లేదా ఆకట్టుకొనే అంశాలు:

- ప్రారంభంలో ముగింపులో శిల్పానికి ప్రాధాన్యం
- రూపకాన్ని అర్థవంతంగా భావస్ఫోరకంగా వాడుకోవటం
- సాదా శైలిలోనే గంభీరమైన భావ వ్యక్తీకరణ
- "నేటివిటీ"కి పెద్దపీట వెయ్యడం
- ఆ, ఈ, అతను, నువ్వు, అందరూ వంటి వాటిని ప్రయోగించి అభివ్యక్తిని బలోపేతం చేయడం.

ఒక్క మాటలో చెప్పాలంటే దర్భశయనం కవిత్వం చదివిన తర్వాత "దీని మీద రాశాడే? ఇంతబాగా చెప్పాడే? ఎంత తపన వుందో?" వంటి ఆశ్చర్యాలకు లోనవుతాం- కవిత్వమై ప్రవహిస్తాడు కాబట్టి!!

'పిట్టలు' ఎలా వుంటుందో చెప్పడానికి అనేక ఉపమానాలు వెయ్యడం దర్భశయనానికి ఇష్టం- దీనిని 'మాలోపమ' అంటారు అలంకార శాస్త్రంలో?

"దగ్గరికొచ్చి కౌగిలించుకున్న స్నేహితుడు
అమాంతంగా మాయమైనట్లు
జీవితం నుంచి కొన్ని క్షణాలేవో ఆవిరవుతున్నట్లు
హృదయం నుంచి కొన్ని ఊహాలేవో
ఎగిరిపోతున్నట్లు
అలా గుంపులోకెళ్ళి హఠాత్తుగా
ఒంటరిగా వెనక్కి వచ్చినట్లు..."

- ఇదీ అభివ్యక్తి శిల్పం. చైతన్యను ఉపాధ్యాయుడితో పోల్చి చెప్పడం అద్భుతం-

"ఎన్నెన్నో నేర్చుకుంటావు
మంచి ఉపాధ్యాయుడివి కదా
ఎప్పటికప్పుడు నేర్చుకోకుండా / ఎలా వుంటావు"

అన్నప్పుడు మిర్చీగే ఉపాధ్యాయులకు ఒక చురక!

"అందరూ ఊగిపోయి / విశేషణాలు తొడిగారు
అతను బరువెక్కలేదు
షహనాయి / గాయపడకుండా జాగ్రత్తపడ్డాడు"

లో బిస్మిల్లాఖాన్ గొప్పదనమే కాదు ఒక కళాకారుడు ఎలా వుండాలో హితబోధ కూడా వుంది. నేరెళ్ళ వేణుమాధవ్‌గారిపై రాసిన "అతను ధ్వనిమాంత్రికుడు" చదివి వేణుమాధవ్‌గారికి దర్భశయనానికి చేతులు జోడిస్తాం. "మార్నింగ్ వాక్" కవిత చదివితే ఉదయాన స్వచ్ఛమైన ప్రాణవాయువు పీల్చినట్లు అనుభూతి పొందుతాం.

"తెల్లవారింది- ఇవాళ ఉగాది కదా
ప్రియమైన శ్రీమతీ, పిల్లల్లారా!
మనం కొంచెం కొత్తగా ఉందాం
కాదు కాదు- కావాలని ఇవాళ కాస్త పాతగా వుందాం"

అని ప్రారంభించగానే పాఠకుడు ఆత్రుతగా చివరిదాకా చదవకుండా ఉండలేడు. విద్యార్థులపై ఏసిడ్ దాడికి చలించి రాసిన కవితను ప్రేమోన్మాదులచే బట్టీ పట్టించాలనిపిస్తుంది. దర్భశయనం కవిత్వం ఒక పుష్పం, ఒక ఆయుధం, ఒక దీపస్తంభం కూడా! అస్పష్టంగా రాస్తేనే కవిత్వం అనుకొనే కవులకి ఈ "నేలగంధం" ఒక కవిత్వ వాచకం!




నేలగంధం
దర్భశయనం
శ్రీనివాసాచార్య,
పేజీలు: 149
వెల: రూ. 60/-
ప్రతులకు: దర్భశయనం
శ్రీనివాసాచార్య
మానవ వనరుల విభాగం
ఆంధ్రాబ్యాంక్, సైఫాబాద్
హైదరాబాద్ -500 004

- డా॥ ద్వా.నా. శాస్త్రి

# హాస్య కథా మందారం

తెలుగులో హాస్య రచనలు తక్కువ. అందునా స్త్రీలు రాసేది అతి తక్కువ. అందులో కేవలం అత్తా కోడళ్ళ ఆధిపత్య పోరాటాలను 'మౌస్ అండ్ క్యాట్'లా చిత్రీకరించిన భానుమతిగారు తెలుగువారి గొప్ప హాస్య రచయిత్రిగా స్థిరపడిపోయారు. వీరి కంటె కూడా రంగనాయకమ్మగారి హాస్యం, మంచి వ్యంగ్యంతో వుండి ఆకట్టుకునేది. మార్క్సిస్టు తీర్థం పుచ్చుకున్న తర్వాత బహుశా ఈ విషయాన్ని వారు ఒప్పుకోపోవచ్చు. ఆ తర్వాత వెదురుమదురు గా ఒకటో, అరో హాస్య రచనలు వస్తున్నా- పూర్తి హాస్య రచయిత్రిగా పొత్తూరి విజయలక్ష్మి తెలుగులోకి వచ్చారు. వీరి 'ప్రేమలేఖ' నవల ఆధారంగానే 'శ్రీవారికి ప్రేమలేఖ' అనే హాస్య కథా చిత్రం రావడంతోనే వీరి ప్రతిభ ఏమిటో లోకానికి వెల్లడయింది. వీరు అన్ని రకాల కథలు రాయగలిగిన సామర్థ్యం ఉన్నప్పటికీ, హాస్య రచయిత్రిగా ముద్ర పడడం వలన కేవలం వారు రాసిన హాస్య కథలను తీసుకుని 'మా ఇంటి రామాయణం' పేరుతో సంకలనంగా తీసుకువచ్చారు.

మనవాళ్ళలో హాస్య కథలనగానే అత్తాకోడళ్ళు, అత్తె కిళ్ళు, వంటిళ్ళు, పెడిసికొట్టిన ప్రేమ వ్యవహారాలు, బాస్, ఆఫీసుల్లో తింగరి వేషాలు మాత్రమే జ్ఞాపకం వస్తాయి. హిందూ సంస్కృతి- ఆచార వ్యవహారాలను ఆట పట్టించే హాస్యం చేసే కథలు కూడా హాస్య కథలుగా చెలామణీ అవుతాయనే భ్రమలో కూడా కొందరున్నారు. అలాకాకుండా నిజ జీవితంలో జరిగే సంఘటనలు నుంచి కూడా హాస్యం పిండుకోవచ్చని పొత్తూరి విజయ లక్ష్మిగారు నిరూపించారు. స్త్రీని వంటింటికే కట్టిపారేసిన పురుషాధిక్యతా ధోరణుల గురించి బోలెడు సీరియస్ సాహిత్యం వచ్చింది. కాని అదే ఇతివృత్తంతో రాసిన 'మా ఇంటి రామాయణాన్ని' పూర్తి హాస్యభరితంగా తీర్చిదిద్దడంలో రచయిత్రి చూపిన ప్రతిభ ప్రశంసనీయం. అలాగే గ్లోబలైజేషన్‌పై 'కొత్త దాలు' పేరుతో వచ్చిన తోలేటి జగన్మోహన్‌గారి కథ వ్యంగ్యానికి ప్రాధాన్యం ఇస్తే, పొత్తూరివారి 'డిబేటాస్' మంచి హాస్యంతో రూపొందింది. భానుమతిని, వారి అత్తగారిని ప్రధాన పాత్రలుగా తీసుకుని అల్లిన కథ "అత్తగారూ- స్వర్గంలో సీరియస్సూ". కథల పోటీకి భార్యాభర్తలిద్దరూ కలిసి పంపిన కథే "బొను- వాళ్ళిద్దరూ కథ రాశారు". వీరు హాస్యంగా రాసినా, పోటీలకు ఇలాంటి కథలు రావడం మామూలే. మనుషులితనంలో వంట నేర్చుకోవాలని ప్రయత్నించి విఫలమైన ప్రసాదరావుకు భార్య గొప్పదనం తెలిసిరావడం ఒక రకం కథ రాగా- నిశ్చితార్థం వెంటనే లోన్ ఏజంట్లు, కార్పొరేట్ ఆస్పత్రుల రాయితీల ప్రచారం వేట మరోకథలో కనిపిస్తుంది. టీవీల పుణ్యమాని అర్థమైన బాబాలు- అమ్మలు ప్రచారంలోకి రావడం, వారు భక్తులను ఇక్కడే కాకుండా అమెరికాలో కూడా ఎలా దోపిడీ చేస్తున్నారో చెప్పిన కథ బాగుంది. వీరితో పాటు తిరగేసి మాట్లాడే పిచ్చివాళ్ళు, సినిమా పిచ్చివాళ్ళు, ఇల్లు కట్టు కోవడంలో పడే అగచాట్లు, భావనాలు ఉత్తరాది అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే కలిగే విచిత్రాలు, వెరైటీ పెళ్ళి చూపులు ఇలా రకరకాల వింత మనుషులు, వారి విచిత్ర ప్రవర్తనతో వున్న ఈ కథలు మనల్ని హాయిగా నవ్వింపజేస్తాయి.



మా ఇంటి రామాయణం
పొత్తూరి విజయలక్ష్మి,
పేజీలు: 117, వెల: రూ. 80/-,
ప్రతులకు:
ప్రముఖ పుస్తక కేంద్రాలు

- కె. సునంద




# పరిమళించిన భావాలు

నిబంధనలు నిరాకులు లేకుండా 'సెలయేటి గలగల రావంలో / నీ మాటల సవ్వడి చూసుకుని / మాటి మాటికీ మనసుం చేసుకుంటున్నాను' అంటాడు వనం చంద్రమౌళి. ఎలాంటి భేషజాలు లేకుండా అచ్చంగా అచ్చుగుద్దినట్టుగా కవి త్వం నిండా ఎవరికోసమో పరితపించే హృదయం కనిపిస్తుంది. వెన్నెల కోసం అనుభూతుల్ని రంగరించి తన కవితా వనం నిండా సుగంధిత భావాల పరిమళాన్ని వెదజల్లినట్లుండే కవిత్వాలతో సంపుటీకరించిన పుస్తకం ఇది. అందుకేనేమో రాసేవు సేదతీరాలనిపించేలా పుస్తకం పేరు 'వెన్నెల వనం'. 'ఈ గుండె పొరలో నీవు కూర్చుని/ జీవన గీతం పాడుతున్నావు/ ఎగాదిగా చూస్తుంటే పగలంతా నవ్వుతున్నావు' అంటూ హృదయాల అనుభూతినే కాదు, 'ఎంత వాక్యాల రంగును రంగరించినా గోడలే అద్దాలలో భద్రంగా నిదురపోతుంది ప్రజాస్వామ్యం' అంటూ సున్నితంగా ధిక్కరిస్తాడు. సమాజంలోని చీకటి పార్శ్వాలను ఎత్తిపొడుపు అనిపించకుండానే ఎత్తిపొడుస్తారు. 'ప్రేమంటే శరీర స్పర్శ కాదు ఆత్మసంయోగం' అంటూ తీరం చేరని జీవితాల్ని నెమరు వేసుకుంటున్న తీరు కనిపిస్తుంది. తొలి సంకలనంలోనే తొలకరి చినుకులా అలరించిన కవిత్వంలో బలమైన గాఢత కనిపిస్తుంది. స్పందించే ప్రతి మనస్సును ఆర్ద్రంగా పట్టి చూపిస్తుంది. ఒకటి రెండు అచ్చుతప్పులు తప్పిస్తే వ్యక్తీకరణ, గమనం కట్టిపడేస్తుంది.

(వెన్నెలవనం- వనం చంద్రమౌళి, పేజీలు: 52, వెల: రూ. 50/-, ప్రతులకు: వనం చంద్రమౌళి, ఇం.నెం.19-51/35/1, హనుమాన్ నగర్, దేవరకొండ, నల్గొండ జిల్లా - 508 248)

- ఇప్ప శోభారాణి

# ధర్మవాణి



డా॥ సూరం శ్రీనివాసులు కవి, అవధాని, అధ్యాపకుడు, పరిశోధకుడు, బహుభాషా పండితుడు. వీరు 'విశ్వధర్మ వాణి' అనే ఆధ్యాత్మిక పత్రికకు గత రెండు దశాబ్దాలుగా రాసిన సంపాదకీయాల సంకలనమే "సిరివి". ఇందులో ధర్మాచరణే సక్రమమైన సామాజిక జీవనం అందిస్తుంది అని చెబుతూ మానవ జీవిత పరమార్థాన్ని, ప్రవర్తనను ఎలా సరిదిద్దుకోవాలో చెబుతారు. కోరికలకు లోనయిన మానవులు ఎలాగైనా వాటిని తీర్చుకోవడానికి ప్రయత్నించడంలో అడ్డ మార్గాలను పడుతున్నారు. సరైన ప్రణాళిక, కృషితోనే విజయాలు సాధించవచ్చునంటారు. సరైన జ్ఞానం అందించలేనిదే విద్య. విద్యతోపాటు విజ్ఞానాన్ని, సంస్కారాన్ని అంది పుచ్చుకోమని ఆశిస్తారు. మానవ వనరులను సక్రమంగా ఉపయోగించుకోని రాజకీయ వ్యవస్థను, దుష్ట రాజకీయాలను ఖండిస్తారు. వీరి సంపాదకీయాలు కొన్ని సమాచారాత్మకంగా, విశ్లేషణాత్మకంగా వున్నాయి. అనాచారాలు, అన్యాయాల పట్ల ధర్మాగ్రహాన్ని వెలిబుచ్చుతారు. "శకటాసురం" పేరిట వాహన ప్రమాదాలను, రాజకీయ నాయకులను 'బృహన్నలాయకులు' అనడం, లంచగొండులను 'హిరణ్యాక్షం' అనడంలో మంచి వ్యంగ్యం వుంది. స్పష్టత, క్లుప్తతతో కూడుకుని వున్న ఈ సంపాదకీయాలన్నీ ఆసక్తిగా మళ్ళీ మళ్ళీ చదివింపజేస్తాయి.

(విశ్వ ధర్మవాణి సంపాదకీయాలు 1991-2009) - డా॥ సూరం శ్రీనివాసులు, పేజీలు: 240, వెల: రూ. 116/-, ప్రతులకు: డా॥ సూరం శ్రీనివాసులు, కొత్తపేట, చీరాల)

- రాహుల్